జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి


ప్రతి అక్షరం ప్రజలకోసం

కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి

మంగళవారం 29-7-2025

పేజీలు : 6



## 90 లక్షల రూపాయల నిధులతో పలు

# అభివృద్ధి పనులకు శ్రీకారం

- పేదల కళ్ళల్లో ఆనందం చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ విధానం
- 18 గంటలు ప్రజల కోసమే పనిచేస్తున్నా
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), జూలై 28:** పెద్దపల్లి మండలం, గౌరెడ్డిపేట, ముత్తారం గ్రామాల్లో సోమవారం రోజున ?90 లక్షల రూపాయల నిధులతో పలు డ్రైనేజిలు, సిసి రోడ్లకు  శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు ముత్తారం గ్రామంలో మహిళా సంఘం భవనాన్ని ప్రారంభోత్సవం చేసి అలాగే గౌరెడ్డిపేట, ముత్తారం గ్రామాలకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే అందజేశారు.




## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో

# వేగం పెంచాలి

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

4 లో..

6

## కుంగిన రాజీవ్ రహదారి



**తిమ్మాపూర్, జూలై 28:** నిత్యం రద్దీగా ఉండే రాజీవ్ రహదారిపై మండలంలోని ఎల్ఎండి కాలనీ వద్ద సోమవారం మధ్యాహ్నం భారీ గుంత ఏర్పడింది. దీంతో ప్రయాణికులు ఆందోళనకు గురి అయ్యారు. ఓ భారీ వాహనం అక్కడి నుంచి వెళ్లిన కొద్దిసేపటికే ఒక్కసారిగా గుంత ఏర్పడింది. గమనించిన ప్రయాణికులు వాహనాలు అటుగా రాకుండా గుంతలో చెట్ల కొమ్మలను ఏర్పాటు చేశారు. సమాచారం అందుకున్న హెచ్‌కేఆర్ రోడ్‌వేస్ అధికారులు, సిబ్బంది ఆ స్థలానికి వచ్చి గుంత ఎలా, ఎందుకు పడింది అని పరిశీలించారు. గుంతలో ఇసుక నింపపారు. రాత్రి సమయంలో గుంత పడి ప్రమాదాలు జరిగి ఉండేవి.

# 42 శాతం రిజర్వేషన్లను 9వ షెడ్యూల్లో వెంటనే చేర్చాలి

## కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్

**కరీంనగర్ రూరల్,జులై 28 ,ప్రజాజ్యోతి:** కాంగ్రెస్,బిజేపీ రెండు పార్టీల వల్ల బీసీల మనోభావాలను నలిగిపోతున్నాయని వెంటనే 42 శాతం రిజర్వేషన్లను 9వ షెడ్యూల్లో చేర్చాలని మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ డిమాండ్ చేశారు,సోమవారం కరీంనగర్ రేకుర్తిలోని శ్రీలక్ష్మీనర్సింహా స్వామి దేవాలయాన్ని మాజీ మంత్రి,కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సందర్శించి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్‌రెడ్డికి చిద్దశుద్ధి ఉంటే డిల్లీలో తిష్టవేసి 9వ షెడ్యూల్లో 42 శాతం బీసీ రిజ్వేర్వేషన్‌ను పొందుపరచాలని అన్నారు,అందుకు మేము కూడా అండగా ఉంటామని అభిలపక్ష కమిటితో



కేంద్రంలో ఒప్పించుకోవాలని సూచించారు.శ్రీలక్ష్మీనర్సింహా స్వామి దేవాలయాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు.దేవాదాయ శాఖ ప్రత్యేక నిధులతో రానున్న రోజుల్లో అభివృద్ధి చేయనున్నట్లు పేర్కొన్నారు.

మిగతా 2లో...

# అర్జీల పరిష్కారం సత్వరమే పూర్తి చేయాలి

**అదనపు కలెక్టర్ డి.వేణు**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), జూలై 28:** అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా లిఅదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. గోదావరిఖని ఎన్టీఆర్ నగర్ కు చెందిన సామాజిక కార్యకర్త బి. వంశీ కృష్ణ గోదావరిఖనిలో గల్లికి ఒక్క బెల్టు షాపు కొనసాగుతుందని, ఆర్టిఐ లో తనకు తప్పుడు సమాచారం అందించారని, మున్సిపల్ కార్పొరేషన్ పర్యాటక కేంద్రాలు పర్మిట్ రూమ్ లు ఉండకూడదు అనే ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా రామగుండం కార్పొరేషన్ పెద్దపల్లి మంథని సుల్తానాబాద్ మున్సిపాలిటీలో వైన్ షాపులకు అనుబంధంగా భారీ విస్తీర్ణంలో పర్మిట్ రూములు ఏర్పాటు చేశారని, బెల్ట్ షాప్ లోను నిర్మూలించడంతోపాటు తప్పుడు సమాచారం అందించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా అబ్కారి శాఖ అధికారి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.రామగుండం నగరం ఇందిరానగర్ కు చెందిన కల్లూరు వెంకటి తనకు తన ఇద్దరు ఆడపిల్లలు పట్టించుకోవడం లేదని, తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పెద్దపల్లి ఆర్డీవో కు రాస్తూ పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.పెద్దపల్లి పట్టణానికి చెందిన బృందావన్ కాలనీ వాసులు తమ నివాసాల సమీపంలో ఉన్న రైస్ మిల్స్ బూడిద దుర్వాసన వెదజల్లే పొగను వ్యర్థ జలాలను నిర్లక్ష్యంగా విడుదల చేస్తున్నాయని, దీనివల్ల బృందావన్ కాలనీలో నివసించే ప్రజలు అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నామని, తమ సమస్యకు పరిష్కారం చూపాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పెద్దపల్లి ఆర్డీవో కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు . ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# టాటా బిల్డింగ్ ఇండియా ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు



**జమ్మికుంట, జూలై 28( ప్రజాజ్యోతి):** భారతీయ ప్రతిష్టాత్మక దిగ్గజ సంస్థ టాటా బిల్డింగ్ ఇండియా ఆధ్వర్యంలో హుజూరాబాద్ మండలం సింగపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సోమవారం వ్యాస రచన పోటీ నిర్వహించారు. ఈ పోటీలో జూనియర్స్, సీనియర్స్ విభాగంలో 6 గురు విద్యార్థులను ఎంపిక చేశారు. సీనియర్స్ విభాగంలోమొదటి స్థానం గుండవేని తిరుమల,రెండవ స్థానం స్వర్గం తేజస్విని,మూడవ స్థానం మిడిదొడ్డి శ్రీవల్లి,జూనియర్స్ విభాగంలో మొదటి స్థానం జోంగోని పూజిత, రెండవ స్థానంలో తిప్పారపు ద్రాక్ష తాయి,మూడవ స్థానంలో ఓల్లాల సాయి తేజ గెలుపొందారు.గెలుపొందినవిద్యార్థుల కు ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి భూపతి శ్రీనివాస్ చేతుల మీదుగా మెడల్స్, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, టిబి ఐ ఆర్గనైజర్ అంజలి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి ఎసిపి గజ్జి కృష్ణను పరామర్శ

**తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక నాయకులు ఆరెల్లి మల్లేష్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), జూలై 28:** పెద్దపల్లి ఎసిపి గజ్జి కృష్ణను తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక నాయకులు ఆరెల్లి మల్లేష్ పరామర్శించారు. పెద్దపల్లి ఎసిపి గజ్జి కృష్ణ తండ్రి ఐలయ్య ఇటీవల రోడ్డు ప్రమాదం కన్నుమూశారు. మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం ఇందారంలోని ఓ పంక్షన్ హాల్లో జరిగిన దశ దిన పెద్ద కర్మలో తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక నాయకులు ఆరెల్లి మల్లేష్ పాల్గొన్నారు. ముందుగా పెద్దపల్లి ఎసిపి గజ్జి కృష్ణను పరామర్శించారు. అనంతరం ఐలయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం కల్పించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు ల్యెసెట్టి రాజు, కలవేన రాజేందర్, పిల్లి రమేష్, న్యాయవాదులు సిరిమల్ల అనిల్, అవినాష్ తదితరులున్నారు.

# పేకాట స్థావరంపై దాడి



**ఎల్లారెడ్డిపేట, జులై :28 (ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామ శివారులోని గుడిసెలో సోమవారం రోజు మధ్యాహ్నం అందాద రెండు గంటలు సమయంలో కొంతమంది వ్యక్తులు కలిసి జూదం ఆడుతున్నారని సమాచారం మేరకు ఎస్సై ఎం. మోతిరామ్ గారు తన సిబ్బందితో కలిసి దాడి చేయగా 8 గురువ్యక్తులు జూదమాడుతూ కనిపించగా వారిని పట్టుకుని వారి వద్ద నుండి 08 మొబైల్ ఫోన్స్, 06 బైక్స్ ,ప్లేయింగ్ కార్డ్స్ మరియు నగదు రూ. 4,630./- రూపాయలను సీజు చేసి పోలీస్ స్టేషన్ తీసుకువచ్చి వారిపై కేసు నమోదు చేయనైనది.

# నూతన కానిస్టేబుల్లకు టెక్నాలజీపై శిక్షణ

**కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం**



**కరీంనగర్ క్రైం,జూలై 28 ,ప్రజాజ్యోతి:**కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో కొత్తగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు టెక్నాలజీ వినియోగంపై దశలవారీగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తెలిపారు.సోమవారం రెండవ బ్యాచ్ కోసం శిక్షణ ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. కమీషనరేట్ కేంద్రంలోని ఐటీ కోర్ కార్యాలయంలో పోలీసులు ఉపయోగించే వివిధ సాఫ్ట్‌వేర్‌లు, అప్లికేషన్లు సాంకేతిక పరిజ్ఞానంపై ఈ శిక్షణ కొనసాగుతుందని ఆయన వివరించారు.కమీషనరేట్ వ్యాప్తంగా నూతన కానిస్టేబుళ్లకు ప్రాథమిక శిక్షణతో పాటు, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి టెక్నాలజీపై పట్టు సాధించేలా ఈ ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని తెలిపారు,ఈ వారం రోజుల శిక్షణలో భాగంగా వివిధ విభాగాల్లో సమగ్ర శిక్షణ ఉంటుందని ఆయన వివరించారు.నేరాల ఛేదనలో సాంకేతికతను సమర్థవంతంగా ఉపయోగించడం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి అవకాశం ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏసీపీలు జి. విజయ కుమార్,వేణుగోపాల్, ఇన్స్పెక్టర్ తిరుపతి ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# మృతిని కుటుంబ సభ్యులకు పరామర్శ



**ఇల్లందకుంట,జూలై28( ప్రజాజ్యోతి ):** ఇల్లందకుంట మండలం మల్యాల లో జిల్లా ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు మడ్డి శ్రీనివాస్ నానమ్మ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణా రెడ్డి పరామర్శించారు. మృతురాలు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.ఈ కార్యక్రమం లో ఇల్లందకుంట మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి,ఆకుల రాజేందర్, తూర్పాటి రాజు, ఉప్పుల రమేష్, ఆరెల్లి శ్రీనివాస్, గురుకుంట్ల సాంబయ్య,తాళ్ల పాపిరెడ్డి, శీలం సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకులపై పోలీసులకు ఫిర్యాదు




**జమ్మికుంట, జూలై 28( ప్రజాజ్యోతి ):** హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, ఆయన సతీమణి శాలినీ రెడ్డిపై సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టిన కాంగ్రెస్ నాయకులపై చర్యలు తీసుకోవాలని హుజూరాబాద్ బీఆర్ఎస్ నాయకులు హుజూరాబాద్ పట్టణ సీఐ కరుణాకర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. సోషల్ మీడియాలో కొంత మంది కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు రఘుపాల్ రెడ్డి, జీడి దేవేందర్, మేడిపల్లి రవీందర్ , అన్నం ప్రవీణ్, సాంబమూర్తి, హమారా తెలంగాణ ఫేస్ బుక్ పేజీ తో పాటు మరికొంత మంది నాయకులు హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, ఆయన సతీమణిపై అసభ్యకర పోస్టులతో వారి పరువుకు నష్టం కలిగిస్తున్నారని అన్నారు. ఇటువంటి చర్యలు శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఉన్నాయని అన్నారు. కౌశిక్ రెడ్డిని రాజకీయంగా ఎదుర్కోలేక, వ్యక్తిగత జీవితంపై దాడి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు బండ శ్రీనివాస్, గందె శ్రీనివాస్, తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు, సత్యనారాయణరావు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వన మహోత్సవం

**- మొక్కలు నాటిన జిల్లా ఇంటర్మీడియట్ అధికారి**

**రాజన్న సిరిసిల్ల, జూలై 28 (ప్రజా జ్యోతి) :** వన మహోత్సవ దినోత్సవం పురస్కరించుకొని రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో వనమహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వై. శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల మైదానంలో మొక్కలను నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించుకుని మన ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ విజయ రఘునందన్ మరియు అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆదర్శ పాఠశాలలో "ఏక్ పెడ్ మా కె నామ్" కార్యక్రమం

**చొప్పదండి, జూలై 28(ప్రజా జ్యోతి):** నెహ్రూ యువ కేంద్ర, నవతరం యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో "ఏక్ పెడ్ మా కె నామ్" కార్యక్రమంలో భాగంగా చొప్పదండి మండలం రుక్మాపూర్ మోడల్ స్కూల్ లో సోమవారం మొక్కలు నాటారు. విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. నవతరం యూత్ అధ్యక్షుడు జాగిరి సాయి గణేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని కాపాడడం కోసం బాధ్యతగా చెట్లు నాటి వాటిని సంరక్షించాలని అప్పుడే మంచి వాతావరణం (కాలుష్యం లేనటువంటి) ఏర్పడానికి దోహదపడుతుందని అన్నారు. మొక్కలు నాటడం మనిషి జీవనానికి ఎంతో తోడ్పడుతుందని చెప్పారు. కార్యక్రమంలో చల్లా అనూష్,వడ్లకొండ ఆకాష్,జేశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.




## శాంతిభద్రతల పరిరక్షణకే కార్డెన్ సర్చ్

**కరీంనగర్ కిసాన్ నగర్‌లో కార్డెన్ సర్చ్**

**ధృవపత్రాలు లేని 71 వాహనాలు స్వాధీనం**

**కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం**

**కరీంనగర్ క్రైం,జూలై 28 ,ప్రజాజ్యోతి:** శాంతిభద్రతలను పరిరక్షించేందుకే నగరంలో కార్డన్ సర్చ్ నిర్వహిస్తున్నామని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం అన్నారు,సోమవారం తెల్లవారుజామున కరీంనగర్ త్రీ టౌన్ పరిధిలోని కిసాన్ నగర్‌లో పోలీసులు కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు,ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఈ ఆపరేషన్ లో సరైన పత్రాలు లేని 71 వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు,ఎవరైనా పాత నేరస్థులు అద్దెకు ఇల్లు తీసుకుని నివసిస్తున్నారా అని ఆరాదీశామని.సరైన ధృవపత్రాలు లేని 64 బైకులు,5 ఆటోలు,ఒక ట్రాలీ ఆటో,ఒక కారును సీజ్ చేసినట్టు తెలిపారు,ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించి సైబర్ నేరం జరిగిన గంట లోపల 1930 నంబర్‌కు ఫోన్ చేయడం ద్వారా తస్కరించబడిన సొమ్మును ఫ్రీజ్ చేసి తిరిగి పొంద వచ్చని తెలిపామన్నారు.మాదక ద్రవ్యాలను దుర్వినియోగం చేయడం.వాటిని అక్రమంగా రవాణా చేయడం అమ్మకం.వినియోగించడం చట్ట ప్రకారం నేరమని తెలిపి వాటి వలన కలిగే దుష్పరిణామాలపై స్థానికులకు అవగాహన కల్పించారు.చట్ట వ్యతిరేక,అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని కమీషనర్ గౌస్ ఆలం హెచ్చరించారు. శాంతి భద్రతలకు విఘాతం కల్పించే వ్యక్తులపై సమాచారం అందించాలని ప్రజలను కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ఏదైనా సమాచారం ఉంటే డయల్ 100 ద్వారా లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.ఈ ఆపరేషన్ లో ఏసీపీ వెంకటస్వామి, ఇన్స్పెక్టర్లు జాన్ రెడ్డి,బిల్లా కోటేశ్వర్,సృజన్ రెడ్డి,శ్రీలత,పలువురు ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# నాణ్యతకు నమ్మకానికి మారుపేరు నాగార్జున డెయిరీ పాలఉత్పత్తులు

**- డెయిరీ ఏర్పాటుతో వందలాదిమందికి ఉద్యోగ అవకాశాలు**

**- నాగార్జున మిల్క్ పార్లర్ ను సద్వినియోగం చేసుకోవాలి - డెయిరీ మేనేజింగ్ డైరెక్టర్ పుల్లూరి ప్రభాకర్ రావు**






**చిగురుమామిడి జూలై 28 (ప్రజా జ్యోతి):** నాణ్యతకు నమ్మకానికి మారుపేరుగా నాగార్జున డెయిరీ పాల ఉత్పత్తులు నిలుస్తున్నాయని,సుందరగిరిలో ఏర్పాటుచేసిన నాగార్జున డైరీ పాల ఉత్పత్తులను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆ డెయిరీ మేనేజింగ్ డైరెక్టర్ పుల్లూరు ప్రభాకర్ రావు కోరారు. సోమవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలోని ఎక్స్ రోడ్ లో ఏర్పాటుచేసిన నాగార్జున మిల్క్ పార్లర్ ను చిగురుమామిడి ఎస్సై రేణికుంట సాయికృష్ణతో కలిసి మేనేజింగ్ డైరెక్టర్ ప్రభాకర్ రావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రావు మాట్లాడుతూ నాగార్జున డెయిరీని 2006సంవత్సరంలో ప్రారంభించామని నాటి నుండి నేటి వరకు నాణ్యతలో రాజీపడకుండా వినియోగదారులకు నాణ్యమైన పాలు,పాల ఉత్పత్తులను అందజేస్తున్నట్లు తెలిపారు.నాగార్జున డెయిరీ ఆధ్వర్యంలో రోజుకు 50వేల లీటర్ల పాలను ఉత్పత్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు.నాగార్జున డెయిరీ ఏర్పాటుతో దాదాపు 4వందల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించామని,వేలాది మందికి పరోక్షంగా ఉపాధి కల్పిస్తున్నట్లు మేనేజింగ్ డైరెక్టర్ ప్రభాకర్ రావు వివరించారు.నాగార్జున డెయిరీ పరిధిలో 2వందల పార్లర్లు విజయవంతంగా నడుస్తున్నాయని చెప్పారు.నాగార్జున డెయిరీ పాల ఉత్పత్తులను విక్రయిస్తూ సంస్థకు అండగా నిలుస్తున్న వినియోదారులకు వారు ధన్యవాదాలు తెలిపారు. చుట్టుపక్కల గ్రామాలకు అందుబాటులో ఉండే విధంగా సుందరగిరి లోని చౌరస్తాలో ఏర్పాటు చేసిన నాగార్జున పార్లర్ ను ప్రతి ఒక్కరు సద్వినియోగంచేసుకోవాలనివారుకోరారు.స్వచ్ఛమైన,నాణ్యమైనపెరుగు,మజ్జిగ,పన్నీరు,నెయ్యి,లస్సి,బాదంపాలు,దూద్ పేడ,బట్టర్,పచ్చికోవా తదితర పదార్థాలను 20 సంవత్సరాల నుండి ఉత్పత్తి చేస్తున్నట్లు చెప్పారు.డెయిరీతోపాటు గణపతి సీడ్స్ సంస్థను స్థాపించి రైతులు పండించిన పంటలకు ఎక్కువ గిట్టుబాటు ధరలను కల్పిస్తూ రైతు సేవ కార్యక్రమాలతో పాటు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు మేనేజర్ తెలిపారు.అనంతరం మేనేజింగ్ డైరెక్టర్ ప్రభాకర్ రావును,ఎస్ఐ సాయి కృష్ణను శాలువలు కప్పి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో డెయిరీ జోనల్ సేల్స్ మేనేజర్ వేనిశెట్టి శివకుమార్,పార్లర్‌నిర్వాహకులుకొలిపాకఅజయ్,ఏఎస్ఎంలువిజయ్,వెంకటేష్,రాకేష్,రంజిత్,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# 42 శాతం రిజర్వేషన్లను 9వ షెడ్యూల్లో వెంటనే చేర్చాలి

**కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్**



**కరీంనగర్ రూరల్,జూలై 28 ,ప్రజాజ్యోతి:** కాంగ్రెస్,బీజేపీ రెండు పార్టీల వల్ల బీసీల మనోభావాలను నలిగిపోతున్నాయని వెంటనే 42 శాతం రిజర్వేషన్లను 9వ షెడ్యూల్లో చేర్చాలని మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ డిమాండ్ చేశారు,సోమవారం కరీంనగర్ రేకుర్తిలోని శ్రీలక్ష్మీనర్సింహా స్వామి దేవాలయాన్ని మాజీ మంత్రి,కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సందర్శించి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే డిల్లీలో తిష్టవేసి 9వ షెడ్యూల్లో 42 శాతం బీసీ రిజ్వేర్వేషన్‌ను పొందుపరచాలని అన్నారు,అందుకు మేము కూడా అండగా ఉంటామని అఖిలపక్ష కమిటీతో కేంద్రంలో ఒప్పించుకోవాలని సూచించారు.శ్రీలక్ష్మీనర్సింహా స్వామి దేవాలయాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు.దేవాదాయ శాఖ ప్రత్యేక నిధులతో రానున్న రోజుల్లో అభివృద్ధి చేయనున్నట్లు పేర్కొన్నారు.రేకుర్తి లక్ష్మీనర్సింహాస్వామి ప్రపంచంలోనే శంఖు చక్రాలతో వెలిసిన ఏకైక స్వయంభూ దైవమని కొనియాడారు.దీన్ని గత పాలకులు విస్మరించారన్నారు.కేసీఆర్ పాలనలో 25 లక్షల వ్యయంతో అభివృద్ధి చేశామన్నారు. యాదగిరి దేవస్థానం తరహాలో అభివృద్ధి చేయాలన్నారు. అసంతృప్తిగా మిగిలి ఉన్న పనులను వెంటనే పూర్తి చేసి ప్రజలకు అంకితం చేయాలని కోరారు. బీఆర్ఎస్ పుట్టింది కేవలం తెలంగాణ కోసమని మా పార్టీ ఏ పార్టీలో కలిసేది లేదన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ కొత్తపెల్లి మండల శాఖ అధ్యక్షులు కాసరవు శ్రీనివాస్ గౌడ్,మాజీ కార్పొరేటర్లు సుధ గోని మాధవి- కృష్ణ గౌడ్,ఎదుల రాజశేఖర్,అర్బన్ బ్యాంకు మాజీ డైరెక్టర్ కర్ర సూర్య శేఖర్,సుడా మాజీ డైరెక్టర్ నేతి రవివర్మ,బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు,నాయకులు రాచకొండ నరేష్, పలువురు బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు , స్థానిక డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.



## పాత్రికేయులను పరామర్శించిన జువ్వాడి నర్సింగరావు



**కోరుట్ల జులై 28 ప్రజాజ్యోతి ప్రతినిధిః**
కోరుట్ల సూర్య దినపత్రిక పాత్రికేయులు గోరువంతుల నారాయణ కు ఇన్ఫెక్షన్ కారణంగా కాలును తొలగించడం జరిగింది ఇట్టి విషయం తెలుసుకున్న కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు సోమవారం కోరుట్ల పట్టణంలో విలీన గ్రామమైన ఎకిన్ పూర్ గ్రామంలో గల నారాయణ స్వగృహానికి వెళ్లి ఆయనను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే సీనియర్ పాత్రికేయులు అలీ నవాబ్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి ఆయనను పరామర్శించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఇట్టి పరామర్శలు జువ్వాడి నర్సింగరావు తోపాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి,కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాధితున్ని పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు



**కోరుట్ల జులై 28 ప్రజాజ్యోతి ప్రతినిధిః**
కోరుట్ల పట్టణంలోని ఏసుకొని గుట్ట ప్రాంతానికి చెందిన కృష్ణ అనే యువకుడుఇటీవల విద్యుత్ ప్రమాదంలో గాయపడి హైదరాబాద్ ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందు తో స్వగృహం కోరుట్ల కు వచ్చిన కృష్ణ ను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈరోజు పరామర్శించారు. జువ్వడి కృష్ణారావు వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు పుప్పాల ప్రభాకర్ అన్వర్ తదితరులు ఉన్నారు.

## శివనామ స్మరణతో మారుమోగిన సోమేశ్వరుడి ఆలయం

**మల్లాపూర్ జూలై 28,ప్రజాజ్యోతి:**మల్లాపూర్ మండల కేంద్రంలో



కొలువుదీరిన శ్రీ కనక సోమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం సోమవారం భక్తులతో కిట కిటలాడింది. శ్రావణమాసంలోని మొదటి సోమవారం అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని శివారాధన చేసి మొక్కులప్పచెప్పుకున్నారు. వేకువ జాము నుండి కాలినడకన కొండపైకి చేరుకొని కోనేటి స్నానమాచారించి స్వామికి అతి ప్రీతిపాత్రమైన వరద పాయసాన్ని తయారు చేసుకుని ఆలయం ఎదురుగా ఉన్న స్థలంలో వరద పాయసాన్ని పోసి కోరిన కోర్కెలు తీర్చే సోమేశ్వరుడికి నైవేద్యం సమర్పించుకున్నారు.సోమేశ్వరడి కొండపైకి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి కోనేటి నీటిని శివాలయంలో ప్రధానార్చకులు బలపల్లి ప్రభాకర్ శర్మ ప్రత్యేక పూజలు జరిపించారు. ఆ కోనేటి నీటిని భక్తులు ఇండ్లలోకి తీసుకువెళ్లి పాడిపంట బాగుండాలని ఆ నీటిని చల్లుకుంటారు. వేకువ జామున నుండే ఆలయ ప్రాంగణం శివనామస్కరణతో మార్మోగింది. శివాలయానికి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి అన్నదాన ప్రసాదాన్ని వితరణ చేశారు.

# నేడే నాగుల పంచమి

**సర్ప పూజకు శాస్త్ర ఆధారిత ప్రాముఖ్యత నాగుల పంచమి ఆచారాల వెనక ఉన్న ఆధ్యాత్మిక, వైజ్ఞానిక విశ్లేషణ**

**భారతీయ యువతకు సనాతన ధర్మంపై అవగాహన కలిగించేందుకు ప్రచురణయోగ్యమైన వ్యాసం)**

**ప్రొఫెసర్ డా. గంప విజయకుమార్**

**జగిత్యాల అర్బన్, జూలై 28,(ప్రజాజ్యోతి)ః**
నాగుల పంచమి అనేది భారతీయ సనాతన సంప్రదాయంలోని అత్యంత ప్రాచీన, పవిత్ర పండుగలలో ఒకటి. శ్రావణ మాసం శుక్ల పక్షంలో వచ్చే పంచమి తిథినాడు జరుపుకునే ఈ పర్వదినం, పాము అనే జీవికి పూజార్హత కల్పించిన మానవతా ధర్మానికి నిలువెత్తిన నిదర్శనం. నాగుల పంచమి భారతీయుల ప్రకృతి ఆరాధన, జీవజాల పరిరక్షణ భావజాలాలకు ఆధారస్తంభంగా నిలుస్తుంది. నాగుల పంచమి ఆచార విశిష్టతఈ పర్వదినాన ప్రజలు ఇంటి ముందు నాగు నామాలు వేస్తారు %-% రంగులతో లేదా బియ్యం, వేపపూతలతో పాముల ఆకారంలో వేసే పూజా చిహ్నాలు. ఇవి నాగదేవతలను ఆహ్వానించే సూచికలు. పుట్టలు, భూమి చీలికలు, ఆలయాలలోని నాగప్రతిమలకు పాలు పోసి అభిషేకం చేయడం, పూజలు నిర్వహించడం జరుగుతుంది. మహిళలు మంగళసూత్రాన్ని తలపై ఉంచుకొని భర్తల ఆయురారోగ్యం కోసం ఉపవాసం ఉంటారు. పిల్లలు పాలు, వేరుశెనగలు, చిట్టిముద్దలతో నాగదేవతను సంతృప్తిపరిచే విధంగా పూజలు చేస్తారు. కొన్ని ప్రాంతాల్లో పేపర్‌పై నాగచిత్రాలను వేయించి పూజించడం విశిష్టత కలిగిన ఆచారం.పురాణ ప్రస్తావనమహాభారతంలో జనమేజయుడు తన తండ్రి పరేక్షితుని మరణానికి ప్రతీకారంగా సర్పయాగం నిర్వహించగా, ఆస్తీక మహర్షి అతడిని ఆపి నాగ వంశాన్ని కాపాడతాడు. ఆ సంఘటన నాగుల పంచమికి పునాది అయిందని పురాణాలు వివరిస్తున్నాయి. వాసుకి నాగుడు, అనంత నాగుడు వంటి మహానాగుల పూజనీయత ఈ రోజున మరింతగా ప్రతిఫలిస్తుంది.శాస్త్రీయ, వైజ్ఞానిక విశ్లేషణవర్షాకాలంలో నేల తడి వలన భూమిలో ఉండే సర్పాలు పైకి వస్తాయి. ఇవి వ్యవస్థలో అత్యంత కీలకమైన టాపు ప్రిడేటర్లు, ఎలుకలు, కీటకాల్ని నియంత్రిస్తూ వ్యవసాయాన్ని రక్షిస్తాయి. వాటిని చంపితే పంట నష్టం, వ్యాధుల వ్యాప్తి పెరుగుతుంది. అందుకే నాగుల పంచమి రోజున సర్పాలకు పాలాభిషేకం చేయడం, పాలు పోసి పూజించడం ద్వారా శ్రద్ధ, కృతజ్ఞత, భయ నివారణతో కూడిన ధర్మసూక్తిని ప్రతిబింబిస్తాము. ఇది జీవసమతుల్యతకు చక్కటి ఉదాహరణ.చట్ట పరిరక్షణభారత ప్రాణి సంరక్షణ చట్టం 1972



ప్రకారం పాములను పట్టడం, వాటితో ప్రదర్శనలు ఇవ్వడం, చంపడం నేరం. పండుగ సందర్భాలలో కొన్ని చోట్ల ఆకర్షణ పేరుతో సర్పాలతో హింసాత్మక ప్రదర్శనలు జరగడం బాధాకరం. అటవీశాఖ, స్థానిక అధికారులు కఠినంగా స్పందించాలి. ప్రజలు చట్టాన్ని గౌరవిస్తూ పాముల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలి.విద్యా రంగం లో పాత్రనాగుల పంచమి పట్ల యువతలో శాస్త్రీయ అవగాహన పెరగాలి. పాఠశాలల్లో ఈ పర్వదినాన్ని పర్యావరణ పరిరక్షణ చైతన్యంగా తీసుకొని, పాముల పట్ల భయాన్ని తొలగించి, జీవ దయ, సంస్కృతిపరమైన భక్తిని విద్యార్థుల్లో నాటాలి.ప్రకృతి %-% దేవతా భావనభారతీయ ధర్మం ప్రకృతి దేవతా భావన ఆధారంగా నిర్మితమైంది. పాము, వృక్షం, నది, పర్వతం అన్నీ దైవస్వరూపాలుగా పూజించాం. నాగుల పంచమి ఈ భావనకు సారవంతమైన పండుగ. నాగు నామాలు వేయడం, పుట్టలను గౌరవించడం అంటే మనం ప్రకృతిని పూజిస్తున్నామనే భావనను ప్రతిబింబిస్తుంది.ముగింపునాగుల పంచమి అనేది జీవవైవిధ్యం, సంస్కృతి, శాస్త్రత, చట్ట పరిరక్షణ %-% అన్నింటినీ సమన్వయపరిచే పర్వదినం. ఇది భయ నివారణ కాదు, జీవగౌరవానికి, ప్రకృతి పరిరక్షణకు ప్రతీక. యువత ఈ పండుగను అవగాహనతో, ఆచరణతో జరుపుకుంటే %-% ఇది ఒక సాంస్కృతిక ఉద్యమంగా మారుతుంది. మన పూర్వీకులు చెప్పిన ప్రతీ ఆచారం వెనుక శాస్త్రం ఉంది. దానిని గౌరవించడమే నిజమైన నాగ పంచమి ఆచరణ. **నాగుల పంచమి %-% సర్పపూజ కాదు, సజీవ సంస్కృతికి శాశ్వత బలకేంద్రం!**

## అనారోగ్యంతో మాజీ ఎంపీపీ ఈద రాజమ్మ మృతి

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూలై 28ః**
కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని గంగారం గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ ఈద రాజమ్మ అనారోగ్యంతో కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం



రోజునమృతి చెందారు మృతురాలి అంత్యక్రియలో ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ లతోపాటు వివిధ గ్రామాల మాజీ సర్పంచ్ ఎంపీటీసీలు తదితరులు అధిక సంఖ్యలో జనం అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

## దేవులపల్లి వెంకటేశ్వరరావు తరిమెల నాగిరెడ్డి పోస్టర్ ఆవిష్కరణ




**కొనరావుపేట:జూలై.28(ప్రజా జ్యోతి)ః**
భారత కమ్యూనిస్టులు విప్లవ ఉద్యమ నిర్మాతలు కామ్రేడ్ దేవులపల్లి వెంకటేశ్వరరావు తరిమెల నాగిరెడ్డి సంస్మరణ సభ పోస్టర్లను మండలంలోని మర్రిమడ్ల గ్రామంలో సోమవారం రోజున గ్రామీణ పేదల సంఘం సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు తాటిపాముల శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలోని కళ భారతి హాల్ లో ఈనెల 31న జరిగే కామ్రేడ్ దేవులపల్లి వెంకటేశ్వరరావు తరిమెల నాగిరెడ్డి విజయ్ శర్మల సంస్మరణ సభకు కర్షకులు కార్మికులు మేధావులు ప్రజలు అధిక సంఖ్యలో తరలి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ పేదల సంఘం మండల నాయకులు జింక సుధాకర్. తిరుపతి రాజు జింక రాజేందర్ వెంగళ అంకయ్య. రాజ నరసయ్య. తదితరులు పాల్గొన్నారు.

# 90 లక్షల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

- పేదల కళ్ళల్లో ఆనందం చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ విధానం
- 10 ఏళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం ఇల్లు, రేషన్ కార్డులు ఇవ్వకుండా పేదలను వంచించింది
- 18 గంటలు ప్రజల కోసమే పనిచేస్తున్నా - పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), జూలై 28: పెద్దపల్లి మండలం, గౌరెడ్డిపేట, ముత్తారం గ్రామాల్లో సోమవారం రోజున ?90 లక్షల రూపాయల నిధులతో పలు డ్రైనేజీలు, సిసి రోడ్లకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు ముత్తారం గ్రామంలో మహిళా సంఘం భవనాన్ని ప్రారంభోత్సవం చేసి అలాగే గౌరెడ్డిపేట, ముత్తారం గ్రామాలకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే.చింతకుంట విజయరమణా రావు అందజేశారు.ఈ సందర్భంగాఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ...రెండు లక్షల రూపాయల రుణమాఫీ, తిరిగి రుణ సదుపాయం, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, ఉచిత కరెంటు, ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, రేషన్ కార్డు ద్వారా సన్నబియ్యం పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సదుపాయానికి రూ. 10 లక్షలకు పెంపు, కటింగులు లేకుండా వడ్ల కొనుగోల్లు, సన్న వడ్లకు రూ. 500ల చొప్పున బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి ఎమ్మెల్యే విజయరమణ రావు గారు అందజేస్తున్నట్టు చెప్పారు. సంవత్సరంన్నర కాలంలోనే ఇన్ని సంక్షేమ పథకాలను చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అలాగే గ్రామాల్లో అనేక అభివృద్ధి పథకాలను, రోడ్లు, డ్రైనేజీలు రవాణా వంటి మౌలిక సదుపాయాలను చేపట్టడం జరుగుతుందన్నారు. తాను కూడా 24 గంటల్లో 18 గంటలు ప్రజల కోసం నిర్విరామంగా పనిచేస్తున్న విషయాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోను కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులను ఎన్నుకుంటే అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత ముందుకు తీసుకువెళ్లే వీలుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నిలబెట్టే అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు మరియు మాజీ ప్రజాప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు మహిళలు, పలు గ్రామాల ప్రజలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయులు విశ్వసనీయతతో కూడిన వార్తలు అందించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి**





వరంగల్ సిటీ, జూలై29(ప్రజాజ్యోతి): పాత్రికేయులు విశ్వసనీయతతో కూడిన విశ్లేషణాత్మక వార్తలను రాయాలని వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. రాష్ట్ర మీడియా అకాడమీ ఆధ్వర్యంలో వరంగల్ నగరంలోని కరీమాబాద్ లో గల తాళ్ల పద్మావతి ఇంటర్నేషనల్ స్కూల్లో వరంగల్ జిల్లా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు రెండు రోజులపాటు నిర్వహించిన వృత్తి నైపుణ్యత శిక్షణ ముగింపు కార్యక్రమానికి అదనపు కలెక్టర్, జిల్లా పరిషత్ సీఈవో రామిరెడ్డిలు ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ నిజనిర్ధారణ జర్నలిజంలో ఒక ముఖ్యమైన భాగమనీ, జర్నలిస్టులు కచ్చితంగా నిజాలను నిర్ధారించుకున్న తర్వాతే నిర్భయంగా వార్తలు రాయాలన్నారు. జర్నలిస్టులు వార్తల గురించి సమగ్ర పరిశోధన చేసి మూలాలను తనిఖీ చేసి, సమాచారం యొక్క ఖచ్చితత్వాన్ని నిర్ధారించి తదుపరి వార్తలు రాయాలన్నారు. జర్నలిస్టులు వృత్తిపరమైన నియమాలను పాటించాలన్నారు. ఖచ్చితమైన నమ్మదగిన సమాచారం అందించడం ద్వారా జర్నలిస్ట్ సమాజానికి సేవ చేసిన వారు అవుతారు అన్నారు. నైతిక విలువలు పారదర్శకత కలిగిన వార్తలు రాసినప్పుడే జర్నలిస్టులపై ప్రజలకు గౌరవం పెరుగుతుందన్నారు. ప్రస్తుతం డిజిటల్ మీడియా రంగంలో వార్తల సేకరణ సులభమవుతుందన్నారు. భవిష్యత్తులో పత్రికల నిర్వహణలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రధాన పాత్ర పోషించనుందన్నారు. జెడ్పి సీఈఓ రామిరెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులు పక్షపాతం లేకుండా పారదర్శకంగా వ్యవహరిస్తూ వార్తలు సేకరించాలన్నారు. జర్నలిస్టులు ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధానంగా ఉండాలని తెలిపారు. ప్రస్తుత సమాజంలో వార్త వైరల్ గా మారుతోందని, సామాజిక మాధ్యమాల్లో ఒకే అంశాన్ని పదే పదే ప్రచారం చేస్తూ అబద్దాన్ని నిజం చేసేందుకు పోటీ పడుతున్నారని, ఈ నేపథ్యంలో పాత్రికేయులు సామాజిక మాధ్యమాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, డేటా జర్నలిజం గురించి తెలుసుకోవాలన్నారు. రెండో రోజు జరిగిన శిక్షణ తరగతుల్లో 99 టీవీ స్టేట్ బ్యూరో తోట భావనారాయణ గ్రామీణ వార్తలు, ఎలక్ట్రానిక్ మీడియాపై వివరించారు. పరిశోధనాత్మక కథనాల చీఫ్ ఎడిటర్ ఉడుముల సుధాకర్ రెడ్డి పరిశోధాత్మక కథనాలు, నేర వార్తలు, ఫేక్ న్యూస్, సైబర్ క్రైమ్ తదితర అంశాల గురించి కూలంకశంగా వివరించగా, దిశ దినపత్రిక చీఫ్ ఎడిటర్ మార్కండేయ వార్త కథనాలు, ప్రత్యేక కథనాలను రాసే సమయంలో పరిగణలోకి తీసుకోవాల్సిన అంశాల గురించి వివరంగా తెలిపారు. అనంతరం శిక్షణ తరగతులకు హాజరైన పాత్రికేయులకు ముఖ్య అతిథులు ధ్రువపత్రాలను అందజేశారు.

## కోరుట్ల పేట కల్వర్టుకు రూ.12 లక్షలు మంజూరు

**-ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సిఫార్సుతో**

**-హర్షం వ్యక్తం చేసిన కోరుట్ల పేట గ్రామస్తులు**



PROCEEDINGS OF THE MEMBER SECRETARY, SMFT AND DISTRICT COLLECTOR, RAJANNA SIRCILLA
Present: Sri Sandeep Kumar Jha, I.A.S.,

ORDER:

సిరిసిల్ల, ఎల్లారెడ్డిపేట: జూలై 28 (ప్రజా జ్యోతి): ఎంతోకాలంగా కల్వర్టు నిర్మాణానికి ఎదురుచూస్తుండగా రూ .12 లక్షలు మంజూరు చేయించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం. స్వగ్రామమైన కోరుట్ల పేట ప్రారంభంలో ఉన్న కల్వర్టు కిందికి ఉండడంతో కొద్దిపాటి వర్షం వచ్చిన కల్వర్టు పై నుండి నీళ్లు వెళ్తుంటాయి. దీంతో ఎల్లారెడ్డిపేట నుండి గంభీరావుపేట మండలానికి వెళ్లాలంటే రాకపోకలు నిలిచిపోతున్నాయి. గ్రామస్తులు తీవ్రంగా ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వచ్చింది. స్వగ్రామానికి చెందిన మేడిపల్లి సత్యం చొప్పదండి ఎమ్మెల్యే సిఫార్సుతో కల్వర్టు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారు. ఈ సందర్భంగా రేవంత్ మిత్ర మండలి అధ్యక్షులు గూడ విజయ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేడిపల్లి దేవానందం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మేడిపల్లి రవీందర్, అహ్మద్ తదితరులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

## మేయర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్లు, అధికారులు

వరంగల్ సిటీ,జూలై 29 (ప్రజాజ్యోతి): గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి జన్మదినం సందర్భంగా సోమవారం బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయి, బల్దియాలోని వివిధ డివిజన్లకు చెందిన కార్పొరేటర్లు, ఉన్నత అధికారులు అధికారులు, సిబ్బంది సోమవారం ప్రధాన కార్యాలయంలోని మేయర్ చాంబర్స్ లో పూల మొక్కలు పుష్పగుచ్చాలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ గుండు సుధారాణి కార్పొరేటర్లు అధికారులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో బల్దియా పరిధిలోని కార్పొరేటర్లు పల్లం పద్మ రవి, ముష్కమల్ల అరుణ సుధాకర్, గుండు చందన పూర్ణచందర్, బసవరాజు శిరీష శ్రీమాన్, పోషాల పద్మ స్వామి, మరుపల్ల రవి, జన్ను శిబారాణి అనిల్, సిరంగి సునీల్ కుమార్, ఈదురు అరుణ, తూర్పాటి సులోచన, జక్కుల రజిత, ఆడెపు స్వప్న, గుగులోత్ దివ్యరాణి, నల్ల స్వరూప రాణి, దేవరకొండ విజయలక్ష్మి సురేందర్, గుజ్జుల వసంత, ఇమ్మడి లోహిత తదితర కార్పొరేటర్లు, బల్దియా ఉన్నతాధికారులు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు లైబ్రరీ పుస్తకాలు పంపిణీ

**- ఎంఈఓ తేజావత్ వెంకటేశ్వరరావు**



వాజేడు, జులై 28, (ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల సమగ్రాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని పంపిణీ చేసిన లైబ్రరీ పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని వాజేడు మండల విద్యాధికారి తేజావత్ వెంకటేశ్వరరావు అన్నారు. వాజేడు మండలంలోని 38 పాఠశాలలకు లైబ్రరీ పుస్తకాలను ఆయా పాఠశాలల ఉపాధ్యాయులకు సోమవారం అందజేశారు. అనంతరం ఎంఈఓ తేజావత్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పిల్లలకు చదువు ఎంతో ముఖ్యమని, చదివే అలవాటును అలవర్చుకొని జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, పుస్తకాలు చదవడం ద్వారా పిల్లలు కొత్త పదాలు నేర్చుకుంటారని, భాషా నైపుణ్యాలు మెరుగుపడతాయని, వారి ఊహాశక్తిని పెంచుకుంటారని, పిల్లలు కొత్త పదాలు, భావనలు, ప్రపంచం గురించి తెలుసుకోవడానికి సహాయపడతాయని అన్నారు. అలాగే లైబ్రరీ పుస్తకాలను సక్రమంగా ఉపయోగించి విద్యార్థులు చదివే విధంగా కృషి చేయాల్సిన బాధ్యత ప్రతి ఉపాధ్యాయునిపై ఉందని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు ఉన్నారు.